కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 03, జూలై 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## రాష్ట్ర ప్రజారోగ్య విభాగం రద్దు ఆలోచన విరమించుకోవాలి : టీజీజీడీఏ



4 లో

# కేసీఆర్ పాలన ఓ స్వర్ణయుగం

- పార్లమెంటులో ఎంపీ వద్దిరాజు కితాబు
- రాష్ట్ర అభివృద్ధిలో కేసీఆర్ ఓ చెరగని సంతకం అంటూ ప్రశంసలు
- దేశ అత్యున్నత సభలో స్వరాష్ట్ర ప్రగతిపై గళమెత్తిన రవిచంద్ర
- దేశం గర్వించే స్థాయికి తెలంగాణ చేరుకుందని ప్రసంగం
- దేశం ముందు తెలుగు భాషలో అనర్గళంగా మాట్లాడిన రాజ్యసభ సభ్యులు



**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

పార్లమెంటు సాక్షిగా తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి, మాతృభాషపై మమకారంతో తాను తెలుగులోనే మాట్లాడుతానని పార్లమెంటులో స్పీకర్‌ను ఒప్పించి తెలుగులోనే ప్రసంగించిన, బీఆర్ఎస్ పార్లమెంటు డిప్యూటీ లీడర్, ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు భాషకు పట్టం కట్టారు. దేశ అత్యున్నత చట్ట సభగా చెప్పుకునే పార్లమెంటులో మంగళవారం కండ్లముందు సాక్షాత్కరించిన ఈ దృశ్యం యావత్ తెలుగు ప్రజలను ఆకట్టుకుంది. ఇప్పటిదాకా హిందీ, ఇంగ్లీషు భాషల్లోనే పార్లమెంటులో అదరగొట్టే ప్రసంగాలను చూసిన వివిధ రాష్ట్రాల ప్రజలకు మిగతా 2లో..

## కాంగ్రెస్ పాలనలో పెరిగిన ఆత్మహత్యలు

- రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు డిమాండ్

3 లో



## రైతు ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మాజీ మంత్రి హరీష్ రావు

2 లో



## సమస్య ఏదొచ్చినా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

- భూముల అన్యాక్రాంతాన్ని సహించం
- రైతు భరోసా, సాగు విత్తనాలపై పలు సూచనలు
- గ్రామాల్లో అంతర్గత రోడ్లు, పాఠశాలల్లో సౌకర్యాలపై ఆరా
- కొత్తగా ఆరు సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు చూపాలి
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయండి
- వివిధ శాఖల అధికారులతో వేర్వేరు సమీక్షల్లో మంత్రి పొంగులేటి
- ప్రజలకు ఇబ్బంది కలగనీయొద్దని ఆదేశాలు



**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి:** తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు మీ చెంతకొస్తారని.. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, జాప్యం జరగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, మిగతా 2లో..

# కేసీఆర్ పాలన ఓ స్వర్ణయుగం



(మొదటిపేజీ తరువాయి..)

బీఆర్ఎస్ పార్లమెంటు డిప్యూటీ లీడర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలుగు భాషను సరికొత్తగా పరిచయం చేశారని పలువురు వాఖ్యానిస్తున్నారు. స్పీకర్ అనుమతితో రాష్ట్రపతి ఉభయసభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో భాగంగా మాట్లాడే అవకాశం దక్కించుకున్న బీఆర్ఎస్ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తొలుత తనకు రెండో సారి రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞతలు అంటూ తన ప్రసంగాన్ని ఆరంభించారు. అనంతరం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని సాధించిందని కితాబిచ్చారు.

**తెలంగాణ ప్రగతి విధాత కేసీఆర్ అంటూ ప్రశంసలు...**

తెలంగాణ సమాజాన్ని రాజకీయ శక్తిగా మలచిన రాజనీతి దురందరుడు, బీఆర్ఎస్ వ్యవస్థాపకులు అసాధ్యమని భావించిన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన ఉద్యమ రథసారథి, నూతన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన దార్శనికులు, తెలంగాణ జాతిపిత, రాష్ట్ర విధాత, ప్రగతి ప్రధాత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రిగా పనిచేసిన పదేండ్ల కాలం స్వర్ణయుగంలా వర్ధిల్లిందని అన్నారు. స్వరాష్ట్రం సాధించుకోక ముందు సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతం అరిగోస పడిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంటు సాక్షిగా గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల బతుకులు ఇంతేనా అనే దగ్గర నుండి దేశంలోనే తెలంగాణ ప్రజల బాగు చూడండి అనే అంతగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. ఆయన పాలనలో అమలుచేసిన కొన్ని బృహత్తర పథకాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ఒక మాటలో చెప్పాలంటే నేడు ప్రధాని నరేంద్రమోడీ గారి పాలనలో అమలుచేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి, హర్‌ఘర్ జల్ లాంటి బృహత్తర పథకాలు రైతుబంధు, మిషన్‌భగీరథ పేరుతో ఇంటింటికీ తాగు నీరు పేరుతో కేసీఆర్ గారి మానస పుత్రికలుగా తెలంగాణలో విరాజిల్లాయని యావత్ దేశం ముందు సగర్వంగా ప్రకటించారు. ఇలాంటి పథకాలు లెక్కకు మించి కేసీఆర్ అమలుచేసి చూపారు. ప్రపంచ ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షలాది ఎకరాలు సాగులోకి తీసుకువచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు వరంగల్ జిల్లాలోని కొంత భాగం సాగులోకి వచ్చేలా ప్రతిష్టాత్మకంగా సీతారామ ప్రాజెక్టును 90శాతం పనులు పూర్తిచేశారు. సీతారామ ప్రాజెక్టుకు నాలుగు రోజుల కిందట ట్రయల్ రన్ విజయవంతం అయింది. ఈ ప్రాజెక్టుతో సుమారు 11లక్షల ఎకరాలు మూడు జిల్లాల పరిధిలోని బీడు భూములు సాగులోకి వచ్చే వీలుంది. ఒక విజన్ ఉన్న నాయకునిగా కేసీఆర్ ముందు చూపుతో ఈ బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి విజయవంతం చేశారని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంటు ఎదుట తన రాష్ట్రం గురించి ఎలుగెత్తి చాటారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలో అమలుచేసి అనేక బృహత్తర పథకాలు విద్యుత్ సంస్కరణలు, తలసరి ఆదాయం, జీఎస్టీ, ధాన్యం ఎగుమతులు, పంటల ఉత్పత్తి, తదితర కీలక పథకాలు సాధించిన ప్రగతిపై పార్లమెంటు సాక్షిగా ఎంపీ వద్దిరాజు రవిచంద తన అనర్గళమైన ప్రసంగంతో ఆకట్టుకునేలా మాట్లాడి ప్రశంసలు అందుకున్నారు. అన్ని అంశాలు మాట్లాడిన తరువాత జై కేసీఆర్ అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

## రైతు ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




**మాజీ మంత్రి హరీష్ రావు**

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్: చింతకాని మండలం,ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన బోజడ్ల ప్రభాకర్ అనే రైతు తన వ్యవసాయ భూమిని కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు దోజర్లు, జేసీబీలతో దున్ని తనకున్న పట్టా భూమిని ఆక్రమించు కొన్నారని కోరుతూ ఎస్సై, ఎమ్మార్వో, కలెక్టర్ ని కలిసినా న్యాయం జరగడం లేదని ఎంతో ఆవేదనతో వీడియో తీయించుకొని పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న రైతుకు సంఘీ భావం తెలుపుతూ వారి ఆత్మకు శాంతికుగాలని కోరుతూ, భాద్యులైన వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని,రైతు కుటుంబానికి రూ. 25 లక్షల రూపాయల ఎక్సగ్రేషియా ఇవ్వాలని,ఆ కుటుంబాని ఒక ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఈ ఆత్మ హత్య పై రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉన్నతమైన జుడీషియల్ కమిటీ వెయ్యాలని డిమాండ్ చేస్తు మంగళవారం హైద్రాబాద్, తెలంగాణ భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేసారు. ప్రెస్ మీట్ లో మాజీ స్పీకర్ మధుసుధనా చారి, పెద్ది సుదర్శన్ రెడ్డి, దేవిప్రసాద్, బొమ్మెర రాంమూర్తి, ఎర్రోళ్ళ శ్రీనివాస్, పల్లె రవికుమార్, ఆళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.

## సమస్య ఏదొచ్చినా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి



(మొదటిపేజీ తరువాయి..)

సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వేర్వేరు గా సమీక్షలు నిర్వహించారు. పలు సూచనలు చేయడంతో పాటు.. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అందుకు సంబంధించిన పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు.

**వివిధ శాఖల వారీగా మంత్రి పొంగులేటి సమీక్షల వివరాలు..**

ఎంఆర్వోలతో మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం లో ఎలాంటి భూమి అన్యాక్రాంతం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ శాఖకు సంబంధించి సమీక్షలో ఎంఆర్ఓలను ఆదేశించారు. గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ధరణిలో పరిష్కారం కానివి తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యుత్ శాఖ వారితో..: ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ఆరంభమైనందున సాగు లే న్లు, కనెక్షన్లకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి పొంగులేటి అన్నారు. కామంచికల్, వెంకటగిరి ఏదులాపురం, నేలకొండపల్లి, కొరట్ల గూడెం సబ్‌స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని కోరారు.వ్యవసాయ శాఖ: రైతు భరోసా ను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి పొంగులేటి కోరారు. ప్రస్తుత సీజన్ కు సంబంధించి విత్తన కొరత లేకుండా చూడాలని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యాలయాలు తనిఖీ చేయండి..: తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాను తనిఖీ చేయాలని ఎంపీడీవోలకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. సమస్యలు గుర్తించి.. కీలకమైనవి తన దృష్టికి తేవాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయించాలని ఆదేశించారు.

**ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్..:**

గ్రామాల్లో అంతర్గత రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, గుంతల సమస్య లేకుండా చూడాలని సూచించారు.

నీటిపారుదల శాఖ వారితో..: సాగు కాల్వలను పరిశీలించాలని, రైతులకు ఇబ్బంది రానీయవద్దని అన్నారు. అవసరమైన చోట చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు..

**పాఠశాలలు సందర్శించండి..:**

తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి.. లోటుపాట్లు గుర్తించాలని ఎంఈఓ లతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఉపాధ్యాయుల సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, అందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని సూచించారు.

**అంగన్వాడీల సమస్య పరిశీలిస్తా..:** 60 ఏళ్లకు ఉద్యోగ విరమణ అంశం, రిటైర్డ్ అయ్యాక అంగన్వాడీ టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ. లక్ష చొప్పున అందజేయాలని పలువురు అంగన్వాడీలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. కచ్చితంగా ఈ అంశాన్ని పరిశీలిస్తానని అభయమిచ్చారు.

# కాంగ్రెస్ పాలనలో పెరిగిన ఆత్మ హత్యలు

- రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు డిమాండ్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** రైతు బాగుంటేనే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని, కాంగ్రెస్ పాలనలో మళ్ళీ రాష్ట్రంలో ఆత్మ హత్యలు పెరిగాయని బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గం లోని చింతకాని మండలం పొద్దుటూరు గ్రామం లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని నామ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతు భోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న నామ ఆవేదనకు చెందారు వెంటనే రైతు తండ్రి



పెద్ద వీరయ్య తో చరవాణి లో మాట్లాడి, ఆత్మహత్య కు గల కారణాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ 276, 277లో గల బోజడ్ల ప్రభాకర్, వీరభద్రయ్య భూమిలో దగ్గర్లో గల చెరువు నుండి మొరం తోలించుకుంటే కొందరు వ్యక్తులు కక్ష పూరితంగా వ్యవహరించి రైతు పొలం లో జేసీబీ లో పొక్లైన్తో తో మట్టిని చెల్లా చెదురు చేయడం దారుణమని, రైతు ఎన్ని సార్లు అధికారాలకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోవటం శోచనీయమని నామ ఆవేదన వ్యక్తం చేసారు. రైతు ప్రభాకర్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం తో పాటు గా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు భోజడ్ల ప్రభాకర్ న్యాయం చేయమని వేడుకున్న అతని విజ్ఞప్తి పట్ల కనుకరించకుండా రైతును ఇబ్బంది పెట్టి ఆత్మహత్య కు బాధ్యులైన వారి పై చర్యలు తీసుకునేలా ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించిటం తో వారు ఎంతటి వారు అయినా వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నామ డిమాండ్ చేసారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో లో రైతు సంక్షేమానికి కెసిఆర్ పెద్ద పీట వేశారని నామ ఈ సందర్భంగా గుర్తు చేసారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి: సిఐటియు




**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని స్థానిక ఎండిఓ కార్యాలయం ముందు మంగళవారం ధర్నాను నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత నాలుగునెలల నుండి వేతనాలు చెల్లించటం లేదని, అదేవిధంగా పెంచిన 3000 జీతం ఇవ్వటం లేదని, కనీస సౌకర్యాలు ఏర్పరచడం లేదని వీటి ని అన్నిటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వీటి పరిష్కారం కోసం జూలై 9వ తేదీన అన్ని స్కూళ్లలో వంట బంద్ చేసి నిరసన తెలపాలని నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రమాదేవి, ధనలక్ష్మి, తిరుపతమ్మ, కనక దుర్గ, రంజాన్ బి, అర్లమ్మ,దుర్గా, కృష్ణకుమారి,రాజ్యం, పూర్ణిమ, చెన్నమ్మ, జానకిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**భారతీయ జనతాపార్టీ బీజేవైఎం** గ్రూప్ 2,గ్రూప్ 3 నోటిఫికేషన్‌లో



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** జాబ్ కెలడర్ ను వెంటనే విడుదల చేయాలనీ భారతీయ జనతాపార్టీ బీజేవైఎం పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు నిరసన తెలియజేస్తూ తాసిల్దార్ వెంకటేశ్వర్లకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగుల ఓట్ల కోసం, అధికారం కోసం ఉద్యోగాలు ఇస్తాం నిరుద్యగభృతి ఇస్తాం అని మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు నిరుద్యోగభృతి ఇవ్వకపోగా అరకొరగా ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులు ను మోసం చేస్తూ మభ్యపెట్టాలని చూస్తున్నదనీ తెలంగాణ ప్రభుత్వం వెంటనే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదనంగా పోస్టులు పెంచాలని గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిపై చెయ్యాలి. మెగా డీఎస్సీ ని నిర్వహించాలని అన్ని నియామకాల్లో మహిళలకు 33%రిజర్వేషన్ కేటాయించాలనీ పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న %+. ూ. చీశ%.46 జీవో ను వెంటనే రద్దుచెయ్యాలనీ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా నాయకులు గడ్డం శ్రీహరి, మండల నాయకులు బాడీశ అర్జునరావు, టౌన్ ప్రధాన కార్యదర్శి పగడాల నాగేంద్రబాబు,మధిర టౌన్ ఉపాధ్యక్షులు మాదిరాజు సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిద్దాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై ప్రకాష్



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల నాలుగున ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సదస్సు వాల్ పోస్టర్లను కారేపల్లి మండలం పేరుపల్లిలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన సదస్సులో మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం నాటి నైజం నిరంకుశపు భూస్వామ్య ధనస్వామ్య వెట్టిచాకిరి నిర్మూలన కోసం పటేల్ పట్వారిలా అరాచకపు పెత్తనాలకు దోపిడీలకు వ్యతిరేకంగా దున్ని వానికి భూమి కావాలని మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో సాయుధ పోరాటమే సరైన మార్గమని రైతు కూలీలను అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి పోరాటంలో ముందుండి 1946 జూలై 4న విశ్వ రాక్షసుడైన విసునూరు దేశ్ముఖ్ రామచంద్ర రెడ్డి భూస్వామి గుండాల కాల్పులలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అమరుడయ్యాడని ఆయన మార్గాన్ని ఎంచుకొని పోరాటాలు నిర్వహించి నైజాం రాజు పై తిరుగుబాటు చేసి 4000 మంది అమరులై పది లక్షల ఎకరాల భూస్వాముల భూములను కమ్యూనిస్టుల నాయకత్వంలో పేద ప్రజలకు మంచినారని 2000 గ్రామాలు విముక్తి అయినాయని నాటి పోరాటాల స్ఫూర్తితో జల్ జంగిల్ జమీన్ కొమరం భీమ్ పోరాటాలు నక్సల్బరీ శ్రీకాకుళం సిరిసిల్ల జగిత్యాల 1969 నుండి నేటికీ కొనసాగుతున్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల ఫలితంగా 170 యాక్ట్ పీసా చట్టం 2006 అటవీ యొక్క చట్టం లాంటి అనేక హక్కులను చట్టాలను సాధించుకోవడం జరిగిందని ఎన్నో త్యాగాలతో సాధించుకున్న చట్టాలను నేటి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేసి రైతులకు కార్మికులకు నష్టం కలిగించే 2022 నూతన అటవీ సంరక్షణ నియమావళి పేరుతో 44 కూడులుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కోట్లాదిమంది రైతులను కార్మికులను బజారున పడేసిందని వీటన్నిటికీ వ్యతిరేకంగా హక్కుల సాధనకై అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ఆశయాల వారసులుగా పోరాటాలలో ముందు భాగాల నిలబడాలని ఈనెల నాలుగో తారీఖున ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో మధ్యాహ్నం 12 గంటలకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో జరుగు సదస్సును అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కె శ్రీనివాస్ రెడ్డి, వై జానకి, హాలెం గురవయ్య, చంద్రయ్య, కోటయ్య నాగేశ్వరరావు, సంపత్ భైరమల లక్ష్మయ్య, అలెం సుగుణ, మంగమ్మ, బ్రుక్రోటక్క వెంకన్న, లక్ష్మయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఎల్ విశ్వనాథం విప్లవ జోహార్లు అర్పించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైనపార్టీసింగరేణి మండల నాయకులు



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి:** CPI(M-L) న్యూ డెమోక్రసీ కొత్తగూడెం జిల్లా ఐఎఫ్టియు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎల్ విశ్వనాథం అకాల మృతి చెందారు బాధాకరమైన విషయమని ఇల్లందు 21 పిట్ చేరుకొని కామ్రేడ్ విశ్వనాథం పార్థివ దేహానికి పూలమాలతో నివాళి అర్పిస్తూ కామ్రేడ్ విశ్వనాధానికి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు తమ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సింగరేణి మండల కమిటీ గుగులోతు తేజ నాయక్. రావుల నాగేశ్వరావు. తాటి పాపారావు. విటల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు : డాక్టర్ సాయి పృథ్వి రాజ్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 2 నెలల్లో 48 మంది గర్భిణులలో 15 మంది సాధారణంగా ప్రసరించారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి పృథ్వి రాజ్ నాయక్ తెలిపారు. గర్భం దాల్చిన మొదటి నెలలో సంబంధిత ప్రభుత్వ దవాఖానల్లో రిజిస్టర్ చేసుకుంటే బిడ్డ పుట్టే వరకు వైద్య సిబ్బంది పూర్తి స్థాయి బాధ్యత తీసుకుంటారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా రక్తం,ఎత్తు, బరువు తదితర పరీక్షలు చేయించుకోవాలనీ తల్లీ,బిడ్డా ఆరోగ్యానికి అవసరమైన మందులను ఇస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు చేయించుకున్న మహిళలకు ప్రభుత్వం చంటి బిడ్డలకు కిట్ అందజేస్తుందనీ అదేవిధంగా పీహెచ్‌సీలో 57 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకునేందుకు ఇంటింటి జ్వర సర్వే,కోవిడ్ పరీక్షలు స్థానికంగా చేస్తున్నారనీ తెలిపారు.

# సిపియం నేత మాదినేని రామలింగయ్య మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

- **నివాళులర్పించిన తమ్మినేని, పోతినేని, నున్నా**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** రామలింగయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని , సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ తండ్రి మాదినేని రామలింగయ్య ఆకాల మరణం పట్ల సిపియం జిల్లా కమిటీ సంతాపం కుటుంబానికి సానుభూతి తెలియ జేసినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలియజేశారు. ఆయన మరణం పార్టీ తీరని లోటన్నారు. ఆయన చింతకాని మండలం కొదుమూరు గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికై 10 సంవత్సరాలు గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసిన గొప్ప నాయకులు అని కొనియాడారు. పార్టీ శాఖ కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసి, ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు జరపారని గుర్తు చేశారు. ఆయన



పిల్లలను కూడా వామపక్ష బావాలవైపు నడిపించారని, వారి పెద్ద కుమారుడు రమేష్ ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటి సభ్యుడుగా, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుగా పనిచేస్తున్నారని తెలిపారు. నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, ఎం.సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాచర్ల భారతి, వై.విక్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, సిహెచ్.కోటేశ్వరరావు, బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, పి.ర%ఝ%ష్నీ, తాళ్ళపల్లి కృష్ణ, ఆర్.ప్రకాష్, ఎస్.కె.బషీరు ద్దీన్, దొండపాటి నాగేశ్వరరావు, నండ్ర ప్రసాద్, నాయకులు ఎస్.కె.వి.ఎ.మీరా, సత్తెనపల్లి శ్రీను, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, పి.సంగయ్య, మాచర్ల గోపాల్, కె.గోపి, ఎం.పుల్లారావు తదితరులు వున్నారు.

**నివాళులర్పించిన ప్రముఖులు:** సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంత్‌రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, సత్తుపల్లి మాజీ యం.యల్.ఎ. సండ్ర వెంకట వీరయ్య, సిపిఎం సీనియర్ నాయకులు కె.నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, తెలంగాణ రైతు సంఘం సహాయ కార్యదర్శి శోభన్ నాయక్, సామినేని రామారావు, డాక్టర్ వెంకటేశ్వర రావు, కొల్లి సత్యనారాయణ, డాక్టర్ అనుదీప్, బివికె వై.శ్రీనివాసరావు, తదితర నాయకులు నివాళులర్పించారు.

# రాష్ట్ర ప్రజారోగ్య విభాగం రద్దు ఆలోచన విరమించుకోవాలి : టీజీజీడీఏ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజీజీడీఏ) బిల్డింగ్ నందు వైద్య ఆరోగ్యశాఖలోని అన్ని యూనియన్లు, డాక్టర్స్ అసోసియేషన్, ట్రేడ్ యూనియన్లు అన్నీ కాడర్స్ అసోసియేషన్ల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య విభాగం రద్దు చేయాలని ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలపై ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకునే నిర్ణయాన్ని వైద్య మరియు ఆరోగ్య శాఖ ఖమ్మం జిల్లా జేఏసి నాయకత్వం తీవ్రంగా ఖండించింది. 142 జీవో అమలును దొడ్డిదారిన అమలు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ప్రజారోగ్య విభాగం రద్దు వంటి నిర్ణయాల వలన భవిష్యత్తులో దీనివలన మానవ వనరులు తగ్గి ప్రజారోగ్యం కుంటుపడి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందకుండా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ప్రజారోగ్యాన్ని కార్పొరేట్స్‌కి అప్పజెప్పాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు సూచనలు అందుతున్నాయని ఇటువంటి ప్రయత్నాలను వైద్య ఆరోగ్యశాఖ జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే ప్రత్యక్ష కార్యాచరణ రూపొందిం చుకొని ముందుకెళ్లాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బాబు రత్నాకర్ డాక్టర్ సైదులు, ఉపాధ్యక్షులు డాక్టర్ బాలు, టిఎన్జీవోస్ నాయకులు జెడ్ ఎస్ జైపాల్, తాళ్లూరి శ్రీకాంత్ ఐఎన్టియూసి (3194) నాయకులు సిహెచ్ వెంకటరమణ జాబిసెట్టి శ్రీనివాసరావు, రంగధామ, సుధాకర్ హరీష్, ఇమామ్ యునైటెడ్ మెడికల్ & ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు. వేణుగోపాల్ ఏడుకొండలు మొదలగువారు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి:** అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ , ఇతర శాఖల అధికారులతో పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... వివిధ శాఖలకు సంబంధించి నియోజకవర్గంలో చేపడుతున్న పనుల పూర్తికి అధికారులు వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖచే నియోజకవర్గ పరిధిలో సిఆర్ఆర్, ఎంఆర్ఆర్, పిఎంజిఎస్ వై, ఎస్డీఎఫ్, సాట్స్, ఎన్‌హెచ్ఎం, ఎంపిలాడ్స్, డిఎంఎఫ్టి, ఏపిపిసి, పిఎంఏఏజివై, జిపి వర్క్స్, ఇజిఎస్ తదితర గ్రాంట్ల క్రింద రూ. 11904.48 లక్షల అంచనాలతో 964 పనులు మంజూరు కాగా, 577 పనులు పూర్తయినట్లు, 91 పనులు పురోగతిలో వుండగా, 296 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదని తెలిపారు. పురోగతిలో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, ఇంకనూ ప్రారంభం కాని పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే ఇతర ప్లాన్, ప్లాన్, నాన్ ప్లాన్, ఆర్డీఎఫ్, ఎస్సిఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్, సీఆర్ఎఫ్ పద్దుల క్రింద చేపట్టిన పనుల పూర్తికి కార్యాచరణ చేసి, పనుల పరిస్థితిపై నివేదిక సమర్పించాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి రోడ్లు భవనాల శాఖ స్వాధీనం చేసుకొనే రోడ్ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మంజూరు కావాల్సిన, ప్రభుత్వానికి డివియేషన్ కొరకు పంపాల్సిన పనుల వివరాలు సమర్పించాలన్నారు. ఏ ఏ రోడ్లకు కేంద్రం నుండి, ఏ ఏ రోడ్లకు రాష్ట్రం నుండి నిధుల సేకరణ చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు భవనాల నిర్మాణం చేపట్టగా, 9 నిర్మాణాలు పూర్తి అయినట్లు, మిగతావి ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. చెల్లింపులు హెల్డ్ లో ఉన్న పనులు, చాలా కాలం నుండి చెల్లింపులకు వేచివున్న పనుల వివరాలు సమర్పించాలన్నారు. స్థల సమస్యలు ఉన్న పనులు శాఖల సమన్వయం తో వెంటనే పరిష్కారం చేయాలని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులకు స్థల సేకరణకు సహకరించాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు భూసేకరణ వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ వెంకట వేణు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు, పీఆర్, ఆర్అండ్‌బి శాఖల డిఇలు, ఏఇలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం పండుగలా మారాలంటే అన్నదాతను ప్రోత్సహించాలి: నిడమానూరు వంశీకృష్ణ



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా మండల పరిధిలోని ఖమ్మంపాడు రైతు వేదిక నందు చర్చావేదిక నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మాట్లాడుతూ సాగులో ఉన్న భూములకు మాత్రమే భరోసాని వర్తింపచేయాలని, మునుముందు రోజుల్లో వ్యవసాయంపై అన్నదాతల ఆశలు సన్నగిల్లకుండా ఉండాలి అంటే వ్యవసాయం చేసే రైతులకు తగిన ప్రోత్సాహకాలను అందిస్తూ వారు పండించిన పంటల పైన బోనస్ కూడా అందిస్తే మరింతమంది రైతులు ముందుకు వచ్చి వ్యవసాయాన్ని పూర్తిగా మార్చుకునే అవకాశం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ సామినేని సురేష్, మాజీ సర్పంచ్ మువ్వ వెంకయ్య బాబు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య వర్ధంతి సభను జయప్రదం చేయండి



**గుండాల, కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభ ఈనెల 4వ తేదీన ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో జరుగుతుందని ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి అరేం నరేష్, డివిజన్ నాయకులు యాసారపు వెంకన్న కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం నిజాముకు వ్యతిరేకంగా పోరాడి దొడ్డి కొమరయ్య అమరులయ్యారని వారి ఆశయ సాధన కోసం ఈనెల 4వ తేదీన ఖమ్మంలో జరిగే దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని కోరుతూ..ఈ నైజాం వ్యతిరేక పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అమరులయ్యారని, 3000 గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాలు పేద ప్రజలకు పంచారని అన్నారు. ఈ తెలంగాణ పోరాటవారసత్వం తోనే ఈ దేశంలో భూమిలేని పేద ప్రజల కొరకు మరొక పోరాటం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీనాయకులు పర్శక రవి, ఎస్ కే అస్గర్, గుండాల మాజీ ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, వాగబోయిన సుందర్రావు పాల్గొన్నారు.

## ఉపేందర్ టింబర్ ట్రేడర్స్‌ను ప్రారంభించిన చిన్ని కృష్ణారావు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం పట్టణంలో పటేల్ టింబర్ రోడ్డు మిర్చి మార్కెట్ రోడ్డుయందు నూతన ఉపేందర్ టింబర్ ట్రేడర్స్‌ను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణరావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చిన కస్టమర్ శ్రేయోభిలాషులకు నాణ్యమైనవి అందించి వారి మనలను పొంది దినం దినం అభివృద్ధి చెందుతూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సందర్భంగా టింబర్ ప్రొప్రైటర్ పల్లి ఉపేంద్ర కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండల్ రఘు , ఎస్సీ సెల్ ఖమ్మం పట్టణ అధ్యక్షులు తొంగర భాస్కర్ , కుమ్మరి వెంకటేష్వర్లు , నడ్గం బ్రమ్మం , తెల్దార్ పల్లి శ్రీనివాస్ , వెంకట చారి , యర్ర నర్సింహారావు , కాలింగి దేవదానం, కుమర్రి గోపి, ఆకుల నర్సింహారావు, సుధాకర్ రెడ్డి, అగ్రహారం రాము, కార్పెంటర్ సీతరాములు, ఎస్సీ అంబేద్కర్ సంఘం నాయకులు జాకోబు, చిరంజీవి, వడ్లీ వెంకట్ నారాయణ, రాము, మస్తాన్, పారుపూర్ణచారీ, ఎమ్మెల్యే పార్టీ కోయిల శీను, మహబూబాద్ కాంగ్రెస్ లీడర్ సూర్యనారాయణ, అశోక్, కోటి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య పై సమగ్ర దర్యాప్తు జరపాలి

- బోజెడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** రెవెన్యూ ఆఫీసులు చుట్టూ తిరుగుతూ ఆత్మహత్య చేసుకున్న చింతకాని మండలం పోద్దుటూరు గ్రామ రైతు బోజెడ్ల ప్రభాకర్ ఆత్మహత్య పై సమగ్ర దర్యాప్తు జరపాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో ప్రభాకర్ మృతదేహాన్ని సిపిఎం, తెలంగాణ రైతు సంఘం నాయకత్వం నున్నా నాగేశ్వరరావు,బొంతు రాంబాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మాజీ కార్యదర్శి వత్సవాయి జానికి రాములు ,గడ్డం విజయ్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గ్రీవెన్స్ కు వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికం గా అందుకోవాలని విజ్ఞప్తి చేశారు రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించి ఉంటే రైతు ఆత్మహత్య జరిగే అవకాశం ఉండదని అన్నారు.